క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గురజాల : ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని మండల వ్యవసాయా ధికారిణి ఎం సంధ్యారాణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె తన కార్యాలయంలో మంగ ళవారం మాట్లాడుతూ ఉద్యానవన రైతులకు కూడా ఎన్నో పథకాలు తీసుకురావడం జరిగిం దని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ శిక్షణ ముగింపు



పిడుగురాళ్ల: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 20 రోజుల నుంచి యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, జేవీవీ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాలిటె క్నిక్, ఏపీఆర్జేసీ శిక్షణ తరగతులు గత 20 రోజుల నుంచి జరుగుతున్నాయి. మంగళవా రంతో ఈ శిక్షణ తరగతులు ముగింపు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ తరగతు లకు 140 మంది విద్యార్థులు ఈ శిక్షణ తరగ తులను సద్వినియోగ పరుచుకున్నారని ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు హాజర య్యారు.

13న జాతీయ లోక్ అదాలత్

పిడుగురాళ్ల: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పిడుగురాళ్ల ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ డి. షర్మిలా మంగళవారం తెలియజేశారు. లోక్అ దాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, సివిల్ కేసులు, ఇరుపక్షాల సమ్మతితో రాజీపడి కక్షిదారులు తమ సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవాల్సిందిగా జడ్జి షర్మిలా సూచించారు. ఈ లోక్ అదాల త్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవా దులు, పోలీస్ సిబ్బంది తమ సహాయ, సహ కారాలు అందించాల్సిందిగా ఈ సందర్భంగా వారు కోరారు.

పీహెచ్‌సీని సందర్శించిన అధికారులు



మాచవరం: మండల కేంద్రమైన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పల్నాడు జిల్లా ఇమ్యునేషన్ అధికారిణి డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ పద్మజ మంగళవారం సందర్శిం చారు. ప్రధానమంత్రి సురక్షిత మాత అభి యాన్ పథకం పర్యవేక్షణలో భాగంగా పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు అంది స్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమాన్ని సమర్థవంతం గా నిర్వహించేందుకు పలు సూచనలు, సల హాలు తెలియజేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో ప్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, 104 ద్వారా అంది స్తున్న సేవలను పరిశీలించారు. కార్యక్ర మాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ ప్రసాద్, సిబ్బంది కాశీవిశ్వనాథం, పట్టాబి, సురేష్, చిన్నమ్మ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య

గురజాల : పురుగు మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని పులిపాడు గ్రామా నికి చెందిన ఉల్లేరు సైదులు (44) 5 యకరములు పోలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది రోజులు క్రితం కురిసిన వర్షాలకు మిరప పం టకు తెగుళ్లు సోకడంతో పంట చేతికి రాకుండా పోయింది. మొత్తం రూ.6 లక్షల వరకు అప్పులు తేలడంతో అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక పొలానికి వెళ్లి పురుగు మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సైదులును ప్రభుత్వ వైద్యశాలకు తర లించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలేరమ్మకి ప్రత్యేక పూజలు

బొల్లాపల్లి: మండలంలోని బ్రిడ్జితండాలో పోలే రమ్మ తల్లి తిరునాళ్లను పురస్కరించుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు, వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరి బాబు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు బొల్లా గిరిబాబుకు ఘనస్వాగతం పలికి సత్కరించారు.

‘జగనన్నకు చెబుదాం’ కార్యక్రమం విప్లవాత్మకం



మాట్లాడుతున్న ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

కారెంపూడి : ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ‘జగనన్నకు చెబుదాం’ అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల మంగళవారం జరి గిన కారెంపూడి మండల ప్రజా పరిషత్తు సర్వ సభ్య సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎక్కడి కక్కడ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరి ష్కారం చేయాల్సిన అవసరాన్ని స్థానిక పాలక సం స్థలపై ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఎవరూ కూడా అవినీతికి పాల్పడవద్దని అలా పాల్పడితే ప్రభుత్వా నికి చెడ్డపేరు వస్తుందన్నారు. ప్రజలెవరూ కూడా ఇక్కడ సమస్య పరిష్కారం కాలేదని జగనన్నకు చెబుదాం 1902 ఫోన్ చేసే అవసరం ప్రజలకు కలి గించవద్దని ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో గ్రామ సచివాలయం పంచాయతీ అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని మండల స్థాయి అధికారులకు తెల పాలని స్థానికంగా పరిష్కారం అయ్యేవాటిని పరి ష్కరించి సాధ్యం కాకపోతే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేద్దామన్నారు. జగనన్న విద్యా కానుకలు త్వరలో పాఠశాలలకు రానున్నాయని అవి వచ్చినప్పుడే నాణ్యతను సంబంధిత శాఖ అధికారులు ఉద్యో గులు పరిశీలన చేసుకుని తీసుకోవాలని ఎంపీడీఓ కోరారు. జెడ్పీటీసీ షేక్ షఫీ కారెంపూడిలో ప్రధాన రహదారి కిరువైపులా సైడ్‌డ్రైన్స్‌లో మురుగునీరు పారేలా ఆర్అండ్‌బి శాఖ సహకారంతో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలు నిస్వార్థంగా అందిం చాలని అప్పుడే మనకు ప్రజల మద్దతు లభిస్తోంద న్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి వారం ఒక్కో గ్రామ సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి వారి గ్రామంలోనే స్పందన నిర్వహించాలని కలెక్టర్ ఆదే శించారని తెలిపారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు ప్రగతిని సమావే శంలో వివరించారు. రైతులకు ఈ సారి బహిరంగ మార్కెట్లోనే ధాన్యానికి బస్తా రూ.1,700 నుంచి రూ.2,100 వరకు ధాన్యం రకాలు నాణ్యతను బట్టి ధర లభించిందని రైతులు సంతోషంగా ఉన్నారని వ్యవసాయశాఖ అధికారి బి యలమందారెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధించి డాక్యుమెంటేషన్ పూర్తి చేస్తున్నామని హౌసింగ్ అధికారులు తెలి పారు. సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు, సర్పం చ్‌లు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం 1902ను సద్వినియోగ పర్చుకోవాలని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు కోరారు. మంగ ళవారం మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రితో నిర్వహించిన వీడియో కాన్ఫ రెన్సు అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా నాయకుడుగా, సేవకుడుగా ప్రతి సమస్యకు పరి ష్కారం చూపాలన్న లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని 1902 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఎంపీడీఓ కోటేశ్వరరావు, సీనియర్ అసి స్టెంట్లు గాదె శ్రీనివాసరావు, నరేష్, పంచాయతీ కార్యదర్శులు ఐ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం, డీడీఏ శివకుమారి

పిడుగురాళ్లరూరల్: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని వ్యవసాయ శాఖ జిల్లా వన రుల కేంద్రం, డీడీఏ ఎం. శివకుమారి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సార్వా సాగుకు సమాయత్తం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులతోపాటు పచ్చిరొట్ట , జీవన ఎరువులు వాడాలని, అవసరం లేకపోయినా రెడు లేదా మూడు పురుగు మందులు వాడరాదని ఆమె సూచించారు. అనంతరం రైతులు ఖరీఫ్‌లో సాగు చేయాల్సిన విధానాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీ కృష్ణదేవరాయాఉలు, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి, వీఏఏ బీరవల్లి చౌదరి, వీహెచ్ఏ వడితే హనుమంత్‌నాయక్, ఆర్‌బీకే సిబ్బంది తదితరలుఉ ఉన్నారు.

నేడు పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



గణపవరం సీఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి

నాదెండ్ల: రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిర్వహించ నున్న పాలిసెట్ 2023 ప్రవేశ పరీక్షకు నియోజకవ ర్గంలో ఆరు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి చెప్పారు. గణపవరం సీఆర్ డిగ్రీ కళాశాలను పరిశీలించి ఏర్పాట్లపై సమీక్షిం చారు. ఆమెతో పాటూ చిలకలూరిపేట కోఆర్డినేటర్ డేవిడ్‌రాజు, జిల్లా అబ్జర్వర్ మస్తానయ్య, చిలకలూ రిపేట అబ్జర్వర్ విజయభాస్కర్, రూట్ ఆఫీసర్ సీహెచ్ రామన్న అసిస్టెంట్ కోఆర్డినేటర్ లక్ష్మీరా జ్యంతో ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ, సీఆర్ డిగ్రీ కళాశాలలో 400 మంది, ఏఎంజీలో 400, శారద హైస్కూలులో 350, ఆర్‌వీఎస్ హైస్కూలులో 350, మోడరన్ గ్రీన్ వ్యాలీలో 193, చైతన్యలో 166 మంది మొత్తం 1859 మంది పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 9.45 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. 11 గంటల నుండి ఒం టి గంట వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నారని, డౌన్‌లోడ్ కాకుంటే అభ్యర్థులు దరఖాస్తు ఫారం జిరాక్సులు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ జిరా క్సుతో 9 గంటలకే పరీక్ష కేంద్రం వద్ద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.100, ఓసీ, బీసీ అభ్యర్థులకు రూ.400 చెల్లించినట్లయితే హాల్‌టికెట్లు అందిస్తామ న్నారు. 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్య మైనా పరీక్ష కేంద్రంలో అనుమతి లేదన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌ని వినియోగించుకోండి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంఓ రవీంద్రరత్నాకర్

శావల్యాపురం: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం సకాలంలో అందేలా ప్రభుత్వం ఫ్యామి లీ డాక్టర్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భం గా వైద్యాధికారి మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రత తీవ్రత నుంచి వడ దెబ్బకు గురికాకుండా ఉండేం దుకు వైద్యులు సలహాలు సూచనలు తప్పనిసరిగా అందరు పాటించాలని కోరారు. 60 మంది రోగులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడే రోగుల ఇంటికి నేరుగా వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి తగు సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ఓ శ్యామలత, ఆరోగ్య కార్యకర్త విజయమ్మ పాల్గొన్నారు.

టొంపిచర్ల: మండలంలోని విప్పర్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎంఓ రవీంద్రరత్నా కర్ హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని విజయవం తం చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. విలేజ్ హెల్త్ ప్రొఫైల్, ఎన్‌సీడీ సర్వేపై టెలికాన్ఫిరెన్స్ నిర్వ హించారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమం లో డాక్టర్ మురళీధర్, హెల్త్‌సూపర్‌వైజర్ కె.అబ్దుల్ రెహమాన్, హెల్త్ అసిస్టెంట్ మీరా, ఏఎన్ఎం సుం దరమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష పాల్గొన్నారు.

వాసవీ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

వినుకొండ(నూజెండ్ల): శ్రీ వాసవి అన్నదాన సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో 500మందికి అన్న దానం చేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్ నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తవ్వా నాగమల్లే శ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి నెల 9వ తేదీన సేవా సంస్థ వారు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఖజ్జాయం విజయలక్ష్మి, కోటేశ్వరరావు, పవన్‌కిరణ్, అంకమ్మరావు, ఆంజనేయులు, రవికు మార్, సాంబశివరావు, కృష్ణ, శైలజ, శారద, ఠాగూర్, ప్రసాద్, శ్రీనివాసరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఖాతా ఆన్‌లైన్ పురోగతి పెంచాలి

శావల్యాపురం: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఖాతా నంబరు(అభ) నమోదు పురోగతి నూరుశాతం అయ్యేలా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది కీలకపాత్ర పోషించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి గ్రామస చివాలయంలోని ఆరోగ్య కార్యకర్త ద్వారా ఆన్‌లైన్ నమోదు చేస్తారన్నారు. ఆధార్‌కు ఫోన్ నంబరు లిం కు అయిన వారందరు అర్హత పొందుతారన్నారు. మండలంలో 77 శాతం నమోదు అయినట్లు చెప్పారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

నాదెండ్ల: దంపతుల మధ్య మనస్పర్ధలతో భర్త ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండ లంలోని కనపర్రులో మంగళవారం చోటుచేసుకుం ది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెం దిన మర్రి రవీంద్రబాబు(29) తాపీ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తుంటాడు. కొంతకాలంగా భార్యతో మనస్పర్ధలతో తరచూ దంపతుల మధ్య ఘర్షణ జరుగుతుండేది. ఈ క్రమంలో ఉదయం పనికి వెళ్లి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. సాయంత్రం 4 గంటల సమయంలో ఇం ట్లో ఉరేసుకుని ఉండటాన్ని భార్య గమనించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చిలకలూ రిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు చేస్తాం

పిడుగురాళ్ల: చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తమ వంతు సహాయ, సహకా రాలు అందించేందుకు ముందు ఉంటామని చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ చింత లపూడి శ్రీనివాసరావు, పల్నాడు హాస్పటల్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌లు మంగళ వారం ఒక ప్రకటలో తెలిపారు. తమ చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా పంట నష్టపోయిన రైతు లకు తమ వంతు సహాయంగా అందించామ ని, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపో యిన రైతులు తమను సంప్రదిస్తే నష్టపరి హారం అందిస్తామని, ఆడపడుచుల వివాహా లకు తమ వంతుగా బంగారు తాళిబొట్టు, బం గారు ఉంగరం, పట్టు చీర, సారె వంటివి అం దిస్తున్నామన్నారు. అదేవిధంగా పల్లెలకు ఉచిత బస్సు సర్వీస్ కల్పించి రాయితీలతో వైద్య సౌకర్యం కల్పిస్తూ, రూ. 5లకే భోజనం రోగులకు సేవ చేస్తున్నామని తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాలను మరింతగా ముం దుకు తీసుకొని వెళ్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

మాచర్ల: పట్టణానికి చెందిన యాపిల్ ఐఐటి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించి 15 మంది ఉత్తమ ప్రతిభ చూపడం అభినందనీయమని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యా లయంలో 10వ తరగతి పరీక్షలలో 600ల మార్కులకు అత్యధిక మార్కులు సాధించిన పి మౌనిక 581, కె ఫణీంధర్ 577, స్వామి నాయక్ 563, రామాంజి 556, కెఎస్ నాగాంజ నేయులు 554, కె వీరమణికంఠ 550, ఎన్ అం జి 550తో పాటు మరో 10 మంది 500లకు పైగా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను శాలువతో సత్కరించి అభినందించారు.

నాలుగు క్వింటాళ్ల బెల్లం స్వాధీనం




వెల్దుర్తి: మాచర్ల నుం చి ఆటోలో నాలుగు క్వింటాల బెల్లాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న ఘటన మండలం లోని వెల్దుర్తి వద్ద జరి గింది. నాటుసారా తయారు చేసేందుకు ఆటో ద్వారా మాచర్ల నుం చి తరలిస్తుండగా సమాచారమందుకున్న ఎస్ఐ కె శ్రీహరి ఆటోని, బెల్లంని స్వాధీనం చేసుక న్నారు. మాచర్లకు చెందిన ఇద్దరు మీడియా ప్రతి నిధులు (సాక్షి కాదు)ఈ బెల్లం అమ్మినట్లు తెలి సింది. విచారిస్తున్నట్లు తెలిపారు.

13న సామాజిక ప్రజావేదిక

శావల్యాపురం: జాతీయ ఉపాధి పథకం సామాజిక ప్రజావేదిక ఈనెల 13వ తేదీ నిర్వ హించనున్నట్లు ఎంపీడీఓ పి.సీతారామయ్య మం గళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. తనిఖీ బృందాలు గ్రామాల్లో చేపట్టిన నిధులపై చర్చ ఉంటుందని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతిచెందిన ప్రతాప్ (ఫైల్)

విజయపురిసౌత్: రోడ్డు ప్రమాదంలో విజయపురిసౌత్ గ్రామానికి చెందిన యువకుడు మృతిచెందిన ఘటన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీ వద్ద సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుంటి ప్రతాప్(31) స్నేహితుడు సన్నితో కలిసి ద్విచక్ర వాహనంపై హిల్‌కాలనీ వెళ్తున్నాడు. సరిగ్గా హిల్‌కాలనీ సమీపంలోని పార్కు వద్దకు రాగానే బైకు అదుపు తప్పి కింద పడడంతో వెనుక కూర్చున్న ప్రతాప్ తలకు తీవ్ర గాయమవ్వగా సన్నీకి చేతికి, కాలికి బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిల్‌కాలనీ ప్రభుత్వాసుపత్రికి తరలిం చగా ప్రతాప్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. తీవ్రగాయాలైన సన్నీని మెరుగైన చికిత్సకై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అం దరితో స్నేహంగా ఉండే ప్రతాప్ మృతిచెందిన ఘటన తెలుసుకుని బంధు వులు, స్నేహితులు ప్రభుత్వాసుపత్రికి వచ్చి విలపించిన తీరు పలువురిని కలచివేసింది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి



లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్క రికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నె ల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల కేంద్రమైన వెల్దుర్తిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరప త్రాలు అందించి, స్టిక్కర్లు అతికించారు. ముఖ్య మంత్రి జగన్ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులకు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గుర్తించి సీఎం జగన్‌కు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాలు అందుతున్నాయా లేదాని అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రానివారుంటే వెంటనే దరఖాస్తు చేసుకుంటే వారికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ కార్యదర్శి జూలకంటి వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కేసిరెడ్డి వెంకటరెడ్డి, పులుసు నారాయణ రెడ్డి, జూలకంటి నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కేసిరెడ్డి పిచ్చి రెడ్డి, నాగిరెడ్డి, నందివెలుగు ప్రతాపరెడ్డి, చింతా ఆదినారాయణ, మధుసూదనరెడ్డి, గృహ సార థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సాగర్ రోడ్డులో చలివేంద్రాల ఏర్పాటు



మాచర్ల: మండుటెండల్లో ప్రజలు ఎండకు ఇబ్బంది పడకుండా ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. అందులో భాగంగా సాగర్ రోడ్డులోని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కార్యా లయంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శేషురెడ్డి ప్రారంభించి మంచినీటిని అందిస్తున్నారు. అదే విధంగా రూరల్ పోలీసు స్టేషన్ ఎదురు రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మెట్టు గోవిందరెడ్డి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి మంచినీటిని అందిస్తు న్నారు. మాచర్ల పట్టణానికి చెందిన శ్రీనివాసరావు ప్రతి రోజూ ఉదయం 11గం''ల నుంచి మధ్యాహ్నం 3గం''ల వరకు అంబేడ్కర్ సెంటర్‌లో మంచినీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి నీటిని ఉచి తంగా అందజేస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఆయా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సరఫరా కార్యక్రమాలను చేపట్టారు.

అదే విధంగా పురపాలక సంఘ కార్యాలయ పరి ధిలోని పలు చోట్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఈవి రమణ బాబు ఆధ్వర్యంలో ప్రజలకు మంచినీటిని అందిస్తు న్నారు. మెప్మా ప్రాజెక్టు ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ ఈవి రమణ బాబు, స్థానిక మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని కొనసాగిస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తంపై రైతులకు అవగాహన



కొత్తలూరు రైతుభరోసా కేంద్రంలో మాట్లాడుతున్న ఏఓ రామారావు

శావల్యాపురం: రానున్న ఖరీఫ్ సీజనుకు రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు, కొరత లేకుం డా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు అన్నారు. మంగళవారం ఖరీఫ్ సీజను సమాయాత్తం కార్యక్రమంలో భాగంగా మండలం లోని పొట్లూరు, కొత్తలూరు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లా డుతూ రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. పచ్చిరొట్టె ఎరువులు జీలుగు, జనుము, పిల్లిపెసర తదితరవన్నీ రాయి తీపై ఇస్తున్నట్లు చెప్పారు. మట్టినమూనా పరీక్షలు రైతులు చేయించటం భూమిలో పోషకాల శాతం అవగాహన ఉంటుందని చెప్పారు. సదస్సులో పశువైద్యాధికారి పి.గణేష్‌కుమార్, ఏఈఓ పురేటి అశోక, ఎంపీటీసీ దావులూరి సంపూర్ణ, వీఏఏలు ఓర్సు శ్రీనివాసరావు, శివానాయక్ పాల్గొన్నారు.

ముందస్తు ఖరీఫ్‌పై అవగాహన

ఈపూరు: స్థానిక రైతు భరోసా కేంద్రంలో ముం దస్తు ఖరీఫ్‌పై మంగళవారం అవగాహన కల్పిం చారు. వ్యవసాయ విస్తరణ అధికారి బి.అప్పా రావు మాట్లాడుతూ రైతులు రైతు భరోసా కేం ద్రాల్లో ఉన్న సేవలను వినియోగించుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ సీహెచ్ హనీమిరెడ్డి, చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ డి.రా జేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఎ.రమణారావు, సర్పంచి పల్ల మీసాల చెంచయ్య, గ్రామ వ్యవసాయ సహాయ కులు ఎం.శేషుబాబు, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి కిషోర్‌యాదవ్, పక్కన ఏఓ సరిత

యడ్లపాడు: రైతులు భూసార పరీక్షలకు అనుగు ణంగా పంటలు మాత్రమే ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి సీహెచ్ సరిత చెప్పారు. మండలంలోని ఉన్నవ గ్రామం లోని రైతుభరోసా కేంద్రంలో సాగుకు సమా యత్తం కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ఏఓ సరిత మాట్లా డుతూ రైతులు మూస విధానంలో పంటసాగు చేయడం తగదన్నారు. పంటమార్పిడి, పంట రకాల ఎంపిక, విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు పాటించాల్సిన అంశాలు, భూసార పరీక్ష లకు మట్టి నమూనాల సేకరించే విధానం, పరీక్ష లకు అనుగుణంగా పంటలను ఎంపిక, ఎరువులు, పచ్చిరొట్ట కలియదున్నడంపై అవగాహన కల్పిం చారు. ఉద్యానశాఖ అధికారి జీ కిషోర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అందించే వివిధ ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రస్తుతం డ్రిప్, స్ప్రింక్లర్లపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపసర్పంచి చాగంటి శ్రీధర్ పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఉమెన్ ట్రాఫికింగ్ ఎస్ఐ వి గౌతమి

చిలకలూరిపేట టౌన్: మాయమాటలు చెప్పి మహి ళల తల్లిదండ్రుల నమ్మించి వారిని ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మేస్తుంటారని అలాంటి వారితో అప్రమ త్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఉమెన్ ట్రాఫికింగ్ ఎస్ఐ వి.గౌతమి చెప్పారు. మండలంలోని బొ ప్పూడి గ్రామంలో ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అవగాహనాలేమి, పేదరికాన్ని ఆస రాగా చేసుకొని మహిళలను అక్రమ రవాణాకు పాల్పడతారని వివరించారు. మహిళల్లో చైతన్యం పెరిగితే ఇటువంటి వాటితో అప్రమత్తంగా వ్యవ హరించవచ్చని తెలిపారు. అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు అందజేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవినేని శంకరరావు, సర్పంచి ఎస్కే రమేష్‌బాబు, నాదెండ్ల సీడీపీఓ శాం తకుమారి, ఏసీడీపీఓ నిర్మల, చైల్డ్‌లైన్ నోడల్ కోఆ ర్డినేటర్ బి.సుగ్నాన రాణి, సీహెచ్ అనూరాధారెడ్డి పాల్గొన్నారు.